APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

2 లో..



కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 08 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 276 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# టార్గెట్.. టెర్రరిస్ట్!


## ఆపరేషన్ సింధూర్

- ఉగ్రస్థావరాలపై దాడి
- 9 చోట్ల బాంబుల వర్షం
- వందకు పైగా ఉగ్రవాదులు మృతి
- సైనిక చర్యలను హర్షించిన భారత్
- ఆర్మీని చూసి గర్విస్తున్నామన్న కాంగ్రెస్
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ
- ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని
- లంకాదహనంలాగా సైన్యం దాడులు
- ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్
- ఉగ్రవాదం తుదముట్టించాల్సిందే : కెసిఆర్

## ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు

న్యూఢిల్లీ - నీలగిరివార్త :

భారత ఉద్ధ విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. అర్థరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదళం ధ్వంసం చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈ సంద ర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'ఫూంచ్' దాడులకు పాల్పడిన



మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ

- ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

న్యూఢిల్లీ :

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం

మిగతా 2వ పేజీలో..



## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో

మిగతా 2వ పేజీలో..

## చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

వ్యోమికా సింగ్...సోఫియా ఖురేషి

న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలపై భారత ఆర్మీ మెరుపు దాడి చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో దాడులు నిర్వహించగా.. దాదాపు 100 మంది వరకు ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై బుధవారం ఉదయం విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరాలు వెల్లడించారు. మిస్రీతో పాటు ఇద్దరు మహిళా అధికారులు కూడా ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భారత చరిత్రలోనే తొలిసారిగా ఇద్దరు మహిళా అధికారులు సైనిక్ ఆపరేషన్‌పై అధికారిక విలేకరుల సమావేశానికి నాయకత్వం వహించారు. ఇప్పుడు వీరిద్దరి గురించే యావత్ భారత్ చర్చించుకుంటోంది. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ఈ క్లిష్టమైన ఆపరేషన్ గురించి చెప్పుకొచ్చారు. ఈ ఇద్దరు మహిళా





మిగతా 2వ పేజీలో..

## ఆపరేషన్ సిందూర్‌తో మసూద్ అజార్‌కు దెబ్బ

దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

న్యూఢిల్లీ, : పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్‌లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి–ఆమె భర్త, మసూద్ మేనల్లుడు–అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటున్నట్లు సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటుంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో



మిగతా 2వ పేజీలో..

## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

హైదరాబాద్- నీలగిరివార్త :

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి



మిగతా 2వ పేజీలో..

# మరణించిన ఉగ్రవాదులకు పాక్ సైన్యం సెల్యూట్

**అంతిమయాత్రలో పాల్గొన్న సైనికాధికారులు**



**లాహోర్ :** చనిపోయిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ కన్నీరు కారుస్తోంది. వారి అంత్యక్రియలకు హాజరై భారతదేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దృశ్యాలు బయటికొచ్చాయి. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని పాకిస్థాన్ నిరంతరం అబద్ధాలు చెబుతూనే ఉంటుంది. మేమూ ఉగ్రవాదం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మొసలి కన్నీరు కారుస్తూనే ఉండే పాక్ దుర్బుద్ధిని చాటుకుంది. పాక్ సైన్యానికి, ఉగ్రవాదులకు ఉన్న అనుబంధాన్ని ప్రపంచానికి తేటతెల్లం చేసింది. భారత వైమానిక దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియలకు పాకిస్థాన్ ఆర్మీ అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉగ్రవాదులపై చర్య పేరుతో దాయాది దేశం ప్రపంచాన్ని ఎలా మోసం చేస్తుందో ఈ ఉదంతమే గుర్తు చేసింది.. భారత దాడిలో మృతి చెందిన ఉగ్రవాదుల కోసం పాకిస్థాన్ సైన్యం రోదిస్తోంది. లష్కరే తోయిబా ఉగ్రవాది అబ్దుల్ రవూఫ్ అంత్యక్రియల ఊరేగింపులో పాకిస్థాన్ సైన్యం, పోలీసులు, ఐఎస్ఐ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఉగ్రవాదికి కన్నీటి వీడ్కోలు పలికారు. పాకిస్తాన్ ఆర్మీ అధికారులు శవపేటికల ముందు తలలు వంచి నిలబడి ఉన్న కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# భారత సైనిక పాటవానికి సెల్యూట్

**ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్**



**హైదరాబాద్ :** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నానని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ :** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

**ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన**

**మాస్కో:** ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చలతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. సిమ్లా ఒప్పందం, లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడింది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ - జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, ఒక మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు-కుని ముందుకు సాగుతోంది.

# లంకాదహనంలాగా సైన్యం దాడులు

**ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్**

**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు-బెట్టినట్లు- పేర్కొన్నారు. శత్రువుకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

- ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం
- ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమాచారం సేకరణ
- లక్షిత దాడులను సురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంతకాలం ఎంతో ఓపికాగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్షిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50-100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు-.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడింగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూకశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50-100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం. మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు- చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా గ్లైడింగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు- ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20-25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు- ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్-రాజౌరి-రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ- మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమనార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పని చేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు- ఎన్ఐఏ వెల్లడించింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలుపెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతో పాటు- బోర్డర్ యాక్షన్ టీ-మ్, స్నైపింగ్ -టెక్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు సమాచారం. వీటితో పాటు ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పెళ్లయిన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. టెర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

# కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్



**న్యూఢిల్లీ :** కృష్ణా నది నుంచి ఏపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

**26మంది మావోయిస్టుల హతం**

రాయపూర్- నీలగిరివార్త : తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

# చిరుతల్లాంటి మహిళా ఆఫీసర్లు

మొదటి పేజీ తరువాయి

అధికారులు ఎవరన్నది ఆసక్తి కలిగిస్తోంది. పైలెట్ కావాలన్నది వ్యోమికా సింగ్ కల. అందుకోసం ఎంతో కష్టపడ్డారు కూడా. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వ్యోమికా.. తన కలను తీర్చుకునే దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగానే 2004లో ఐఏఎఫ్‌లో చేరారు. 2017లో వింగ్ కమాండ్ హోదా పొందారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో కూడా చేతక్, చీతా హెలికాప్టర్లను వ్యోమికా సింగ్ నడిపి రికార్డు సృష్టించారు. వైమానిక రంగంలో ఎంతో పేరు పొందారు. హై-రిస్క్ ఫ్లయింగ్ ఆపరేషన్లలో వ్యోమికా సింగ్ సేవలందించారు. సోఫియా ఖురేషీ స్వస్థలం గుజరాత్. 1990లో సోఫియా సైన్యంలో చేరారు. కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌కు చెందిన లెఫ్టినెంట్ కల్నల్ సోఫియా ఖురేషి.. 2016లో పుణెలో జరిగిన ఎక్సర్‌సైజ్ 18 పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి తొలి మహిళా అధికారిగా చరిత్ర సృష్టించారు. ఇందులో 18 దేశాలు పాల్గొనగా.. కేవలం భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించారు. ఆమెకు పీస్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉంది. 2006 కాంగోలో పీస్ మిషన్‌కు ఆమె అందించిన సహకారం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. మూడు దశాబ్దాలకు పైగా భారత సైన్యానికి సేవలందించారు. ఆమె రాజీలేని వైఖరి, నిర్భయ ప్రయత్నాలతో ఎన్నో ప్రశంసలను అందుకున్నారు. అలాగే దేశ యువతను భారత సైన్యంలో చేరాలని కూడా సోఫియా ఖురేషి పిలుపునిచ్చారు.

# మసూద్ అజార్‌కు దెబ్బ

మొదటి పేజీ తరువాయి

నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే-తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది.

# ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు

మొదటి పేజీ తరువాయి

ఉగ్ర వాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొ న్నారు. అర్ధ రాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిం దూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగిం ది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి - పూంఛ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంఛ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు- పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడింది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా కూడా గాయపడ్డారని సమాచారం. అయితే, భారత్ ప్రతికారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ

మొదటి పేజీ తరువాయి

11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు- సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరో వైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల-కై-నా తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ-లో చర్చించనున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
గురువారం 8-5-2025





## రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేయాలి

**కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి.**

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

రైతుల వరి ధాన్యాన్ని త్వరిత గతిన కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టి కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే మిల్లర్లపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన నేతృత్వంలోని ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకల పెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కట్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయని కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పారబట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో కానీ రైసు మిల్లుల వద్ద కానీ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంభ బాబురావు డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజి వాకడే.**

**టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్ లను వెంటనే అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ ద్వారా 30,500 దరఖాస్తులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా బల్దియా కు సుమారు రూ.130 కోట్ల ఆదాయం సమకూరిందని, డబ్బులు చెల్లించిన దరఖాస్తు దారులకు క్రమబద్ధీకరణకు చెందిన ప్రొసీడింగ్ లను అందజేయాలని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర వ్యాప్తం గా శిథిలావస్థ లో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు అంద జేయాలని సూచించగా, ఇప్పటివరకు 348 భవనాలకు నోటీసులు అందజేసినట్లు సిటీ ప్లానర్ తెలిపారు.బడా భవనాలలో ఉన్న సెల్లార్ లలో ఏమైనా నిర్మాణాలు ఉంటే తొలగింపు, ఖాళీ చేయించాలని సెల్లార్ లలో ఉండే ఎలక్ట్రికల్ డివైజ్ లు మొదటి అంతస్తులో ఉండేలా చూడాలని, మోటార్ పంపు సెట్ లను అందుబాటులో ఉంచాలని, టిజి బిపాస్ లో బిల్డింగ్ పర్మిషన్‌లను నిర్దిష్ట గడువులోగా అనుమతిలు మంజూరు జరిగేలా చూడాలని కమిషనర్ అధికా రులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ సి పి లు శ్రీనివాస్ రెడ్డి రజిత ఖలీల్ నస్రీన్ టి పి ఎస్ లు రోజా రెడ్డి సుమన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ వున్న తమ పిల్లలను తల్లిదండ్రులు మరింత ప్రోత్సహించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతిభ వున్న పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి పిల్లల అభ్యున్నతికి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్న ఎస్.ఐ కుమారుడిని వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం అభినందించారు. హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఎస్.ఐగా పనిచేస్తున్న దామెరుప్పుల దేవేందర్ తనయుడు మాస్టర్ దామెరుప్పుల అక్షిత్ రవీంద్ర ఠాగూర్ వ్రాసిన వేర్ ది మైండ్ ఈజ్ విట్‌ఆవుట్ ఫీయర్" రచనను ఏడు భాషల్కైన తెలుగు,కన్నడ,హిందీ,బెంగాలి,మరాఠీతో పాటు ఇంగ్లీష్,స్పానిష్ భాషల్లో మూడు నిమిషాల పది గడియల్లో కంఠస్థంతో ఆనర్గళంగా చెప్పి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించాడు. ఈ సంస్థవారు ఇటీవల మాస్టర్ అక్షిత్ పేరును ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ నమోదు చేసినట్లుగా జారీ చేసిన ధృవీకరణ పత్రాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మాస్టర్ అక్షిత్‌కు అందజేసారు. ఈ సందర్భంగా అక్షిత్ సాధించిన ఘనతను పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా తిలకించి మాస్టర్ అక్షిత్‌తో పాటు తల్లిదండ్రులు దేవేందర్, స్వప్న, మెంటర్ కోమనేని రఘును పోలీస్ కమిషనర్ అభినందించాడు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధినిర్వహణ భాగంగా పోలీసులు బీజీగా వున్న తమ పిల్లల అభ్యున్నతి కొసం కొద్ది సమయాన్ని కేటాయిస్తూ తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలుపుతున్న పోలీస్ అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ పెంచేందుకు కెరియర్ క్యాంప్స్ నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మరియు కళాశాల ప్రిన్స్ పాల్స్ తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు జి.సంధ్యారాణి పాల్గొని కళాశాల లో అడ్మిషన్ల పెంపు కు కృషి చేయాలని పేర్కొన్నారు.2024.25 విద్యా సంవత్సరం లో జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలహాప్రకారం, ఏ ఏ కళాశాలల్లో తక్కువ శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు, అందుకు గల కారణాలను అధ్యయనం చేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. సంప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని శ్రద్ధ తీసుకుని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేలా ప్రత్యేక క్లాసులు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎస్సెస్సీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులహావివరాలు తెలుసుకొని వారు భవిష్యత్తులో సరైన కోర్సులను ఎంపిక చేసుకునేలా కెరీర్ అవేర్‌నెస్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ని ఆదేశించారు.ప్రభుత్వ కాలేజీలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కళాశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్ కృతనిశ్చయంతో ఉద్యోగ నిబద్ధతలను పాటించి, చేస్తున్న వృత్తి ధర్మానికి న్యాయం చేసినట్లయితే సక్సెస్ మీ వెంటే ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఇంటర్మీడియట్ స్టేజ్ అనేది విద్యార్థిని విద్యార్థులకు చాలా కీలకమైనదని, వారిని మంచి మార్గంలో నడిపించుటకు విద్య బోధన అందించుటకు లెక్చరర్స్ నిబద్ధత కలిగి ఉండి విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఇంటర్ అడ్మిషన్లు మరియు ఫలితాల సమీక్షలో భాగంగా బోర్డు నియమ నిబంధన మేరకు ప్రభుత్వ ప్రైవేటు భవనాలకు ఫైర్ సేఫ్టీ నిబంధనలు, భవన స్ట్రక్చర్ సౌండ్, సానిటరీ సర్టిఫికెట్లు తప్పనిసరి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ కళాశాలల పర్యవేక్షకులు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ప్లానిటోరియం, కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులలో వేగం పెంచండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**ప్లానిటోరియం కౌన్సిల్ హాల్ పనుల పురోగతిని క్షేత్ర స్థాయి లో పరిశీలన**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ప్లానిటోరియం కౌన్సిల్ హాల్ లలో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులలో వేగం పెంచాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.బుధవారం ప్లానిటోరియం తో పాటు కౌన్సిల్ హాల్ లో జరుగుతున్న పనులను ప్రత్యక్షం గా పరిశీలించి సమర్థవంతంగా పూర్తి చేయుటకు మేయర్ అధికారులకు తగు సూచనలు చేశారు.ప్లానిటోరియం లోపల కొనసాగుతున్న ఇంటీరియర్ పనులను పరిశీలించిన మేయర్ ప్లానిటోరియం లోపలి ఆవరణలో పిల్లలలో విజ్ఞాన తృష్ణ ను పెంచేలా ఏమి చేస్తే బాగుంటుందో సూచించాలని బిర్లా ప్లానిటోరియం టెక్నికల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. 75 మంది షోను ఒకేసారి వీక్షించడానికి వీలుగా రూపొందించాలని మేయర్ సూచించారు.
కౌన్సిల్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ హాల్ పక్కన నిర్మించిన టాయిలెట్స్ ను పరిశీలించారు. అనంతరం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసే టైల్స్ నమూనా లను ఈ సందర్భం గా మేయర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్సీ శ్రీనివాస్ ఈ ఈ రవికుమార్ ఏ ఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి నర్సంపేట శాఖకు ప్రశంష గుర్తింపు

**చిన జీయర్ స్వామి చే ప్రశంశా పత్రాలు అందజేత**



నర్సంపేట నీలగిరి వార్త.

బుధవారం రోజున నర్సంపేట గ్రామం సత్య సాయి మందిరంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ మరియు సభ్యుల సమావేశంలో అధ్యక్షులు ఎంవీ. కృష్ణ రావు కార్యదర్శి రేణుక ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అధ్యక్షులు మాట్లాడుతు గత రెండు మూడు మసాలనుండి శ్రీ రామానుజ సహస్రాబ్ది పురష్కరించుకొని భజన మండలి, కోలాట, చిందు యాక్ష గానం, ఒగ్గు, నృత్య ఇత్యాధి బృందాలు బుదరావుపేట, ఖనాపూర్, నాచినపల్లి నర్సంపేట పరిధి వికాస తరంగిణి బృందం పర్యవేక్షణ లో రెండు మూడు దపాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ముంచింతల్ లో శ్రీశ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన రామానూజ జీయర్ స్వామి వారి ఏర్పాటు చేసిన శ్రీ రామానుజ 1009 వ సహస్రాబ్ది ఉత్సవాలకు తెలంగాణా ఆంధ్రప్రదేశ్ రాష్ట జిల్లాల భజన బృంధాలు వరంగల్ జిల్లా నుండి 18 భజన బృందాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఇట్టి వేడుకలు శ్రీ చిన జీయర్ స్వామి అహోబిల, దేవనాధ జీయర్ స్వామి వార్ల మధ్య ఎంతో ఘనంగా యజ్ఞ క్రతువులు హోమాది పూజాదికాలు నిర్వహించారు, ఇట్టి కలకారులకి బుధరావుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భజన బృందానికి జిల్లా స్థాయి ఉత్తమ ప్రధమ బహుమతి నగదు 10 వేల రూపాయాలు శ్రీ స్వామి వారి చేతులమీదుగా అందజేశారు, నర్సంపేట విటి నుండి కార్యదర్శి మెరుగుజు. రేణుక ప్రజ్ఞ ట్రైనింగ్ క్యాంప్ మరియు సహస్రాబ్దిలో పాల్గొని మన నర్సంపేట నుండి ఆమెకి ప్రశంషా పత్రాన్ని తీసుకున్నారు, ఈ సందర్భంగా విటి కార్యవర్గ సభ్యులు అందరూ కూడా ప్రశంషలు అందజేశారు, ఆనంతరం రేణుక కార్యదర్శి ఆర్థిక విషయాలు, విష్ణు పారాయణము ఇత్యాధి విషయాలు చర్చించారు, ఆనంతరం ఉపాధ్యక్షులు వెంశెట్టి. శ్రీనివాస్ మాట్లాడుతూ మన నర్సంపేట విటి శాఖ సమస్తము అందరం కలిసి పోయి ఇంకా సేవాకార్యక్రమాల్లో ముందుండాలని చెప్పారు, సీనియర్ బాధ్యులు చల్లా. వెంకట్ రెడ్డి మాట్లాడుతు కార్యవర్గములో బాధ్యతల విషయం పునరాలోచన చెయ్యాలని చెప్పారు, రంగనాథ స్వామి మాట్లాడుతూ స్వామి వారి సేవలైన ఆరోగ్య, సంస్కార, ప్రజ్ఞ, యువ, వికాస్ కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందని చెప్పారు,
కార్యక్రమం లో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జరిగిన అన్ని విషయాలు ఏకాభిప్రాయంగా ఆమోదాన్ని తెలిపారు, అనంతరం సట్ల. వీరయ్య వందన సమర్పణ చేసి కార్యక్రమం ముగించారు..

## వరి పంట కొనుగోలు సెంటర్లో రైతులకు ఇబ్బంది కలగనీయకుండా చూడాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకుందామని కొనుగోలు సెంటర్లకు రైతులు ధాన్యాన్ని తీసుకువెళ్తే అనేక రకాలుగా ఇబ్బందులకు సెంటర్ వాళ్లు, కొంతమంది సెంటర్ అధికారులు రైతులకు ఇబ్బంది కలిగించడం జరుగుతుంది అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు.
ఈరోజు తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ గారిని కలిసి మెమొరండం ఇచ్చిన సందర్భంలో శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కొన్నిటిని పరిశీలించగా రైతులు పెద్ద ఎత్తున యాసింగి వరి సాగును చేయడం జరిగింది ఇట్టి పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకోవడానికి సెంటర్ కు తీసుకొస్తే సెంటర్ కొనుగోలుదారులు మరియు కొంతమంది అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది ఇట్టి సెంటర్లో సరైన సౌకర్యాలు రైతులకు కల్పించక పోవడం అకాల వర్షంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు ఇట్టి సమస్యను ఆయా సెంటర్లో మా తెలంగాణ రైతు సంఘం కమిటీ తరఫున పర్యవేక్షించడం జరిగినది. ఇట్టి పర్యవేక్షణ క్రమంలో రైతులు మా ముందుకు తీసుకు వచ్చినటువంటి సెంటర్లో ఉన్న సమస్యలు

1) సెంటర్లో రైతుల పంటను కుప్ప పోసుకోవడానికి సరైన సౌకర్యాలు లేకపోవడం.
2) పంటను సెంటర్కు తీసుకొచ్చిన తర్వాత సుమారుగా 10 రోజుల పాటు కాంటాలు కాక ఉంటున్నారు.
3) అకాల వర్షం కురుస్తున్న క్రమంలో ఇట్టి పంట తడవకుండా తాడిపత్రిలు సెంటర్ వాళ్లు సమకూర్చడం లేదు.
4) బస్తాలు కాంటాలు వేసిన తర్వాత మిల్లుకు తరలించేదాకా రైతు బాధ్యతనని బస్తాలు మిల్లులో దిగుమతి అయ్యేంతవరకు తక్పట్టి ఇవ్వడం లేదు.

ఈ విషయాలను రైతులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ రకంగా సెంటర్ల లోని రైతులకు ఇబ్బంది కలిగించడం జరుగుతుంది దీనివలన రైతులు గ్రామాల్లోని ప్రైవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుంది దీని వలన కింటాకో 1కంటికి 800వందల రూపాయలు రైతులు నష్టపోయే పరిస్థితి ఉంటుంది తమరు



వెంటనే సెంటర్ యజమాన్యానికి ఇట్టి విషయాలను చెప్పి రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే కాంటాలు వేసి రైతులను వెంటనే పంపించాలిఅని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుంది
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఓదెల రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, జెండా అంబయ్య, సిరుల రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాలను కాటన్ సెర్చ్ నిర్వహించి అరెస్ట్ చేయాలి

**కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా పాకిస్థాన్ వారిని దేశం నుండి వెళ్ళిపోవాలని కేంద్ర ఆదేశించడం జరిగింది. ఆ యొక్క ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, అదే విధంగా జిల్లాలో అక్రమంగా ప్రవేశించిన బంగ్లాదేశ్ వారిని, రోహింగ్యాలను గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, రోహింగ్యాల విషయమై ప్రత్యేక సర్వే చేసి, కాటన్ సెర్చ్ నిరవించి అరెస్ట్ చేయాలని బీజేపీ కామారెడ్డి జిల్లా శాఖ తరుపున గౌరవ కలెక్టర్ కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు నేహాల్, నాయకులు నరేందర్, వెంకట, సురేష్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా దళిత రత్న అవార్డుల పంపిణీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో కన్నుల పండుగగా దళిత రత్న అవార్డుల పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి ప్రీతమ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే దళితరత్న అవార్డులు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల దళిత నాయకులకు వారు చేసిన విశిష్ట సేవలను గుర్తించి దళితరత్న అవార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో దళితుల పట్ల చేస్తున్న సేవ అంకిత భావాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య కు దళితరత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు, ఈ సందర్భం జీవితంలో మరువలేని చాలా సంతోషమైన జ్ఞాపకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతమ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## జీతాలు లేక ఇబ్బంది పడుతున్న హెల్త్ సిబ్బంది

**పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి**

**తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్**




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఏరియా హాస్పిటల్‌లో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర పిలుపుమేరకు అద్వర్యంలో బుధవారం ఏరియా ఆసుపత్రి ఆవరణలోలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ 2025 మూడు నెలలుగా వేతనల విడుదల చేయాలని వేములవాడ ఏరియా ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. గత మూడు నెలల నుంచి వేతనాలు లేక ఇబ్బంది పడుతున్న అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు వేములవాడ ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న కైలాస్ శ్రీనివాసరావు





నీలగిరివార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా సాయిబాబా ఆలయము నుండి శ్రీ సాయి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వూరేగింపు లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ శేనిషెట్టి శ్రీనివాస్ , శెనిషెట్టి గౌరీశంకర్ మరియూ సంఘ సభ్యులు మహిళలు..

## రాళ్ళ వానకి నష్టపోయిన పంటకి నష్ట పరిహారం చెల్లించాలి



- అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలి
- కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలి
- త్వరగా కాంట పూర్తి చేయాలి
- తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలి
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
మంగళవారం రాత్రి అకాల వడగళ్ల వాన కారణంగా నష్టపోయిన పంటను, కళ్ళల్లో తడిసిన వడ్లను పరిశీలించడానికి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధవారం రోజున అడ్లూర్, చిన్న మల్లారెడ్డి, తలమడ్ల గ్రామాల్లో వడ్ల కళ్ళల వద్దకి వెళ్లి రైతులతో మాట్లాడటం జరిగింది.
ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన వడగళ్ల వాన వల్ల ఇంకా కోత కానీ వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా నష్టపోయాయని, నష్టపోయిన పంటకి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేశారు. అధికారులు పంట నష్టం పై నివేదిక ఇవ్వాలనీ కోరారు. కళ్ళములో తడిసిన సంచులను రైస్ మిల్లర్లు దించుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. అధికారులు సాధ్యమైనంత త్వరగా కాంట పూర్తి చేయాలనీ అన్నారు. తూకం వేసిన వడ్లు సాధ్యమైనంత తొందర రైస్ మిల్లులకు తరలించాలనీ అన్నారు.

## భారత ఆర్మీ పాకిస్థాన్‌లోని తీవ్రవాద శిబిరాలపై విజయవంతంగా నిర్వహించిన దాడులకు సెల్యూట్

**ఆపరేషన్ సిందూర్ విజయవంతం పట్ల హర్షం.సాయుధ దళాల చర్యలు భారత్‌కు గర్వం**

**పొలాస నరేందర్ ...బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
కశ్మీర్ ఆర్థికాభివృద్ధిని అడ్డుకునేందుకు ఎప్రిల్ 22 న పహాల్గామ్ లో బారత పర్యటకులపై ఉగ్రవాదుల దాడిలో సుమారు 26 మందిని ఆతి క్రూరంగా కాల్చి చంపడం కాల్చి చంపిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ అండగా ఉండడంతో పాటు,ఈ ఉగ్రదాడి వెనుక లాష్కరే తోయిబా కుట్ర ఉండడంతో భారత్ ప్రతీకార చర్యగా పాకిస్తాన్లో భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సాయుధ ధళాల చర్యలలో బాగంగా 90 మంది ఉగ్రవాదులను హతమార్చి వారి తొమ్మిది స్థావరాలను భూస్థాపితం చేసిన విషయంలో ఆపరేషన్ సిందూర్ విజయవంతం అవడంతో బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేం దర్ హర్షం వ్యక్తం చేశారు.. తీవ్రవాద శిబిరాలను సంపూర్ణంగా తుడిచిపెట్టే ప్రక్రియలో భారత ఆర్మీకి మరింత ధైర్యాన్ని బలాన్ని చేకూర్చుటకు ప్రతి ఒక్క భారతీయుడు అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పహెల్గాం బాధితులకు న్యా యం జరిగిందని మల్లీ ఇలాంటి సంఘటనలకు పాల్పడకుండా తగిన గుణ పాఠం పాకిస్థానుకు జరిగిందని ఉగ్రవాదం ఉన్మాదం ఏ రూపంలో వున్నా ఏ దేశంలో వున్నా ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే అని నరేందర్ అన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం అందజేత

**ఇంటర్ మొదటి సంవత్సరంలో 462 సాధించిన చేరుపల్లి ప్రణతి**

**శుభ సందర్భంగా వృద్ధులకు మధ్యాహ్నం భోజనం**

**వృద్ధులు అనాధలు కారు**



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పుట్టడానికి చెందిన లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ కరెస్పాండెంట్ చేరి పెల్లి రాజేష్ రమ్య కుమార్తె చేరిపల్లి ప్రణతి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 462/470 సాధించింది ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తల్లిదండ్రులు తోపాటు కుటుంబ సభ్యులతో పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధ ఆశ్రమంలో బుధవారం వృద్ధులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రతి శుభ సందర్భాన్ని నాలుగు గోడల మధ్యన కాకుండా నలుగురిలో సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించాలని తలించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నయ్య, చేరుపెల్లి జయలక్ష్మి ,పగిడిమర్రి జానకి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సరస్వతికి సన్మానం

**ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 462 సాధించిన చేరి పెల్లి ప్రణతి**

**అభినందించి శాలువాతో సన్మానించిన చేరుపెల్లి జయలక్ష్మి**



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణానికి చెందిన చేరిపల్లి రాజేష్ రమ్యల కుమార్తె చేరిపల్లి ప్రణతి ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 462/470 సాధించిన విద్యార్థినిని బుధవారం పట్టణానికి చెందిన చెరుపల్లి జయలక్ష్మి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తల్లిదండ్రులు సైతం అభినందించారు. ఈ కార్యక్రమంలో చేరుపెల్లి రాజేష్, రమ్య, కన్నయ్య , పగిడిమర్రి జానకి తదితరులు ఉన్నారు.

## మే 12 న ఫార్మసీ రిజల్ట్స్

**యం హెచ్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ యస్. గోపికాంత్ రెడ్డి**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బుధవారం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ యస్ గోపి కాంత్ రెడ్డి గారిని వారి ఛాంబర్ లో స్వయంగా కలిసి ఫార్మసీ ఆఫీసర్ రిజల్ట్స్ గురించి చర్చించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫార్మసీ ఆఫీసర్స్ గత ఆరు నెలలుగా రిజల్ట్స్ కొరకు ఎదురు చూస్తున్నారని.. కావునా వెంటనే రిజల్ట్స్ ప్రకటించాలని మాట్లాడిన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ ఈ నెల 12 వ తేదిన రిజల్ట్స్ అనౌన్స్ చేస్తామని హామీ ఇచ్చినారు.ఈ సమావేశం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు, అడ్వాజర్ అహ్మద్ ఉల్లా ఖాన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా సెక్రటరీ యం అవినాష్, రాష్ట్ర కమిటీ నాయకులు జహీర్, విజయ్ కుమార్, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం.. చందుర్తిలో సంబరాలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువకుల సంబరాలు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ కూడలి వద్ద బుధవారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఆపరేషన్ సింధూర్ నామకరణంతో ఉగ్రవాదుల స్థావరాలను ఉగ్రవాదులను హతమార్చిన భారత సైన్యం అభినందిస్తూ జాతీయ జెండాలతో ప్రధాన రహదారిపై దేశభక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మహమ్మద్ అజ్జు మాట్లాడుతూ పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడితో యావత్తు దేశం రగిలిపోయిందని పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని ప్రతి భారతీయుడు కోరుకున్నట్లే భారత సైన్యం ఉగ్రవాదులను హతం చేసి భారతదేశ సత్తాను మరోసారి చాటిన భారత సైన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పులి సత్యం గౌడ్ పోన్నెట్టి వెంకటేష్ సీనియర్ క్రీడాకారులు మహమ్మద్ జాకిర్ మహమ్మద్ అహ్మద్ పాషా పులి నారాయణ ఓరగంటి వెంకటేష్, యువకులు మోతే శివ హరిబాబు0 రాంబాబు బాలవేణి సంతోష్ మోతే రాజ్ కుమార్ అభి శ్యామ్ అస్మత్ లావన్ కుమార్ అన్వేష్ సాయి అప్సర్ పాషా నందు అజయ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలిసిన వేములవాడ సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ మేడం ని బుధవారం సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ మర్యాదపూర్వకంగా పూల మొక్క అందించి కలవడం జరిగింది అని తెలిపారు కార్యక్రమంలో అడ్వకెట్లు తదితరులు పాల్గొన్నారు.

## 10న చలో వరంగల్

**ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు పాల్గొన్నారు అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం టీయుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు గారి ఆదేశానుసారం ఈనెల 10 శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రెస్ క్లబ్ హనుమకొండ నందు దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంన కు వరంగల్ హనుమకొండ ములుగు భూపాలపల్లి మహబూబాబాద్ జనగాం ఖమ్మం కొత్తగూడెం సూర్యాపేట భువనగిరి నల్లగొండ జిల్లాల ఉద్యమ కారులు కళాకారులు రచయితలు కవులు సాహితీ వేత్తలు కళాకారులు కళాకా రుణీలు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు మహిళా కళా బృందాలు అధ్యక్షురాలు కన్వీనర్లు కోఆర్డినేటర్లు వివిధ సంఘాల నాయకులు అందరికీ ఇదే మా ఆహ్వానంగా భావించి పాల్గొనగలరు. అధ్యక్షులు కన్వీనర్లు పూర్తి బాధ్యత తీసుకొని హనుమకొండ ప్రెస్ క్లబ్ నందు జరుగు రౌండ్ టేబుల్ సమావేశానికి పాల్గొనుటకు కృషి చేయగలరని కోరుచున్నాము.

## ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవానికి హాజరైన చల్మెడ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనర సింహా రావు
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఎల్లమ్మ జాతరకు బుధవారం వేముల వాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు సీనియర్ నాయకులు మ్యాకల రవి ఆర్ సి రావు హరి కృష్ణ కట్ట తిరుపతి రాజిరెడ్డి పరశురాములు శ్రీనివాస్ రెడ్డవేని పరుశరాములు బండారి శ్రీనివాస్ రవి నరేష్ పాల్గొన్నారు.

# కీర్తిశేషులు భేరి నరసింహులు యాదవ్ దశదినకర్మ సభలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండల్ మిట్ట కంకల్ గ్రామం కీర్తిశేషులు బేరి నర్సింలు యాదవ్ దశదినకర్మ పాల్గొన్న పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే భేరి రామచంద్ర యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కీర్తిశేషులు బేరి నరసింహులు యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి తెలిపారు. మా అన్న కీర్తిశేషులు భేరి నరసింహులు యాదవ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. వారు ఏ లోకానున్న చల్లగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడు బేరి అనంతయ్య యాదవ్, బేరి వారి కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గ్రామ పెద్దలు యువజన నాయకులు మహిళా సోదరీమణులు పాల్గొని శ్రద్ధాంజలి తెలియజేశారు మనందరం పుట్టినప్పుడు ఏమి తీసుకురాలేము పోయేటప్పుడు ఏమి తీసుకొని పోలేము ఈ భూమి మీద బతికినన్నాళ్లు మనందరం బంధాలను బద్ధత్వాలకు విలువనిద్దాం. ఇటు భేరి రామచందర్ యాదవ్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు.

# భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి సీనియర్ నాయకులు



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

పహాల్గం ఉగ్ర దాడికి ప్రతీకారంగా , ఆక్రమిత కాశ్మీర్ పాకిస్తాన్ లోని ఉగ్రవాద మూలాలైన 9 ఉగ్రవాద శిబి 1రాలపై భీకర దాడి చేసిన సందర్భంగా ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ చేపట్టిన ఎదురుదాడికి మద్దతు పలుకుతూ , హఫీజ్ పేట్ డివిజన్ మంజీర పైప్ లైన్ రోడ్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వహించిన సంబరాల కార్యక్రమంలో మిఠాయిలు పంచుకొని ఘనంగా సంబరాలు నిర్వహించి, పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారతసైన్యానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ముఖ్యమంత్రి హామీ మేరకు చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులను, మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాలి

### జాతీయ బీసీసంక్షేమసంఘం జిల్లాఅధ్యక్షులు పోనుగోటి రంగా

**మునగాల: ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 7**



మునగాల:తెలంగాణసాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కుటుంబసభ్యులకు మహిళాకమిషన్ సభ్యులుగా స్థానం కల్పించాలని, జాతీయబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోనుగోటి రంగా,ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఐలమ్మజయంతి ఉత్సవాల సందర్భంగా రవీంద్రభారతిలోజరిగిన జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి, ఐలమ్మ వారసు రాలైన చిట్యాల శ్వేత ను రాష్ట్రమహిళాకమిషన్ సభ్య రాలుగా నియమిస్తానని హామీఇచ్చారని, నెలలు గడుస్తున్నా రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇచ్చినహామీ నేటి వరకు నెరవేర్చకపోవడం రాష్ట్ర రజకుల మనోభావాలను దెబ్బతీసే లాగా ఉన్నదని, కావున తక్షణమే రేవంత్ రెడ్డి,ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్రమహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం,తెలంగాణ ఉద్యమంలో రజాకార్లకు నిజాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి అసువులు బాసిన ఐలమ్మ కుటుంబానికి సీఎం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధనమహోత్సవం

**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 7**



మునగాల: మండల కేంద్రం లోని శ్రీ కాశి విశ్వేర సహిత శ్రీ గోవిందా మాంబ సమేత శ్రీ మద్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో స్వస్థ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి బుధవారం శ్రీ మధ్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332 వ ఆరాధన మహోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు,ఈసందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ, శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి వారు జీవ సమాధి లోకి వెళ్లిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పూజా కార్యక్రమం వైభవంగా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, ముత్యాల కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, ఓంకార్, జనార్ధన్, బంగారపు శ్రీనివాస్, ముత్యాల సునీత, సంధ్య, గోవిందమ్మ, సుజాత,మంగమ్మ, దేవాలయకమిటీవారు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు.

# రవీందర్ యాదవ్‌కు పార్టీలో సముచిత స్థానం

**రాజకీయంగా రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంది**

**పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతం**

**మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు**

**రానున్న పదవుల పంపకాల్లో సముచిత స్థానం దక్కుతుంది**

**మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ యాదవ్**

**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తాం**

**ఏ బాధ్యత ఇచ్చినా సంతోషంగా పని చేస్తాం**

**మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం**

**భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు. పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని, మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు. త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**ఆలయ అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేయిస్తా ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే బాలు నాయక్ ను సన్మానించిన ఆలయ కమిటీ**

**పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**

**శ్రీ చక్రం మీరు స్థిర ప్రతిష్ట**

**శ్రీ చక్ర మేరుఅష్ట బలిపీఠాలు విగ్రహ దాతలు మోర రఘు ప్రసాద్ శ్రీదేవి**



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332వ ఆరాధన మరియు దేవాలయ 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే స్వామి వారిని ప్రార్థించడం జరిగింది.అనంతరం ఆలయ అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. చక్రమేరు అష్ట బలి పీఠాలు విగ్రహ దాతలు మోర రఘు ప్రసాద్ శ్రీదేవి ఆలయ గౌరవ అధ్యక్షులు చేపూరి జగన్ చారి, అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి ,ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస చారి, కోశాధికారి మహేశ్వరం వేణుగోపాల చారి, గౌరవ సలహాదారులు చేపూరి భీష్మాచారి , రాఘవాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు గన్నోజు సంతోష్ చారి, శ్రీరామదాసు తరుణ్ తేజ్ చారి, వింజమూరి ప్రవీణ్ చారి, మల్లోజు ఆంజనేయులు చారి, కాసోజు లక్ష్మణాచారిలతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, మాజీ పట్టణ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ కౌన్సిలర్ జయ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ నారాయణ,యువ నాయకులు సుభాష్ నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు చేపూరి పూర్ణాచార్యులు శిష్య బృందం,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ఎర్ర జెండా పేదలకు అండ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఎర్రజెండా పేదలకు అండని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు, బుధవారం కొక్కిరేణి గ్రామంలో జరిగిన మేడే ఉత్సవాల సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా గ్రామంలో మేడే ప్రదర్శన అనంతరం బస్టాండ్ సెంటర్లో సిపిఎం గ్రామకార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన సభజరిగింది ఈ సభలో ములకలపల్లి రాములు మాట్లాడుతూ, నాటి నుండినేటివరకుప్రజా సమస్యల పరిష్కారంతో పాటు దున్నేవానికి భూమి. వెట్టి చాకిరి రద్దు పనిగంటల తగ్గింపు.శ్రమకు తగ్గ వేతనం ప్రజలందరికీ స్వేచ్ఛ స్వాతంత్రం సాధించిన ఘన చరిత్ర ఎర్రజెండాకు ఉందని ఆయన గుర్తు చేశారు,ఎర్రజెండా నాయకత్వం అనేక విజయాలు సాధించారని ఆయన అన్నారు,ప్రపంచ మానవాళి విముక్తికి మార్గం చూపింది ఎర్రజెండ అని ఆయన తెలిపారు,కార్మికులు కష్టజీవులు రైతాంగం మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండ అని ఆయన గుర్తుచేశారు, పాలకవర్గాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకువ్యతిరేకంగా సమరశీల పోరాటాల నిర్వహిస్తూ నిరంతరం ప్రజలపక్షాన నిలబడుతుందని వారు తెలిపారు, కేంద్రంలో అధికారులకు వచ్చిన మోడీ తన మతతత్వ రాజకీయలు ప్రేరేపించి ప్రజలమధ్య ఐక్య తను విచ్ఛిన్నంచేస్తున్నారని,వారు ఆవేదనవ్యక్తంచేశారు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో మోడీ సర్కారు పూర్తిగావిఫలమైందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకివచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నేటికి అమలుకు నోచుకోలేదన్నారు ఒంటె పెదవుకు నక్క ఆశపడ్డట్టు రేవంత్ రెడ్డి పెట్టిన పథకాలకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఆయన ఎద్దేవ చేశారు, ప్రజాసమస్యల పరి ష్కారం కోసం పోరాటాలే మార్గమని ఆయన పిలుపు నిచ్చారు, మేడే దినోత్సవ సందర్భంగా,ఎర్రజెండాను సిపిఎం సీనియర్ నాయకులు దాసరి గురవయ్య, ములకల పల్లి సైదులు, ఆవిష్కరించారు, ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లాకమిటీ సభ్యులు మిట్టగడుపుల ముత్యాలు, వట్టేపు సైదులు, మండలకమిటీ సభ్యులు రేఖ లింగయ్య, మండవ వెంకటాద్రి, స్టాలిన్ రెడ్డి,గ్రామమాజీ ఉపసర్పంచ్ రావుల పేట బ్రహ్మం, డివైఎఫ్ఐ జిల్లాకమిటీసభ్యులు వట్టేపు చిన్న సైదులు, మహిళా సంఘంజిల్లాకమిటీసభ్యురాలు ములకల పల్లి ఝాన్సీ,డివైఎఫ్ఐ నాయకులు,మామిడి గురుమూర్తి, ములకలపల్లి నాగరాజు,ఇంటూరు హుస్సేన్, పాల్గొన్నారు.

# అంతక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన ఆర్ సి గౌడ్



**తాండూరు / మే 7 :**

అకాలంగా మృతి చెందిన ఉసెనప్ప అంతక్రియలకు తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మధికంటి పెద్ద ఉషేనప్ప ఆకాలంగ మృతిచెందారు. విషయాన్ని తెలుసుకున్న తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ అంత క్రియలకోసం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్ సి గౌడ్ అందుబాటులో లేకపోయినప్పటికి యువసేన ఆధ్వర్యంలో ఉషేనప్ప అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా 5000/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ పెద్దలు,యువ నాయకులు ,ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పేదలకు అండ: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**నీలగిరి వార్త/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఆసరాగా ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గొట్టిముక్కలక్ష్మణ్ ఆధ్వర్యంలో 27వవార్డుకు చెందిన షేక్ షబ్బీర్ హహమ్మద్కు 50.000.00 చెక్కును పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి 20వ వార్డు మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యంను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి : కొమ్ము గణేష్




**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి మే 7**

చండూరు మండలలో మంగళవారం అకస్మాత్తుగా కురిసిన వర్షం వల్ల తడిసిన వరి ధాన్యంను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. బుధవారం చండూరు మండలంలోని కొండాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి సమస్యల పట్ల రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రంలో పోసి చాలా రోజులు గడుస్తున్న కొనుగోలు చేయక పోవడంలో వర్షాలకు ధాన్యం తడిసి రైతులు అవస్థలు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారాలు కొనుగోలు కేంద్రలకు వచ్చి అంగులు ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప కొనుగోలు మాత్రం చేయడం లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కొనుగోల నుపై స్పీడ్ పెంచాలని ఆయన కోరారు.

# దుమ్ముగూడెం మరియు చర్ల మండల ప్రజలకు విజ్ఞప్తి

**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

దుమ్ముగూడెం మరియు చర్ల మండల ప్రజలకు తెలియజేయినది ఏమనగా రేపటి నుండి అనగా 08-05-2025 నుండి 15- 05-2025 వరకు మిషన్ భగీరథ ద్వారా దుమ్ముగూడెం, చర్ల మండలములకు త్రాగునీరు సరఫరా చేయు పర్ణశాల ఇంటేక్ వెల్ పూడికతీత పనులు ప్రారంభించబడును. దీని వలన దుమ్ముగూడెం, చర్ల మండలాల లో ప్రతి రోజు రాత్రి పూట త్రాగు నీరు రోజు విడిచి రోజు సరఫరా చేయబడును కావున ప్రజలు తగువిధముగా త్రాగునీటి నిల్వలు ఏర్పాటు చేసుకోవలసినదిగా కోరనైనది.మరియు ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులు వినియోగించుకోగలరు.

ఇట్లు

మిషన్ భగీరథ కార్య నిర్వాహక ఇంజనీర్. కొత్తగూడెం.

# భద్రాచలంలో పలుచోట్ల శంకుస్థాపనలు



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**

భద్రాచలం మండలం చర్ల రోడ్లో సుమారు కోటి 24 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్లు ,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచారం ,,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు..

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న టిపిసిసి ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డుల ఎంపికకు శ్రీకారం చుట్టింది.అందులో భాగంగా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కందిబండ(నీరుకుళ్ళ) గ్రామానికి చెందిన టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ ను ఎంపిక చేసి హైదరాబాదు నగరంలోని మసాబ్ ట్యాంక్ ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితుల్లో అట్టడుగు వర్గాలకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు తెలిపారు.అశోక్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తన యొక్క భాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ అవార్డును అవార్డు ద్వారా ఇంకా మరెన్నో సామాజిక సేవలు చేయాలని నాకు ఉత్సాహం నింపిన ప్రీతం గారికి అవార్డుకు సహకరించిన సీఎం రాష్ట్ర మంత్రుల బృందం నికి మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లకు వరంగల్ హనుమకొండ డిసిసి అధ్యక్షులకు కూడా చైర్మన్ కు స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఇకపై దళితుల్లో అత్యంత వెనుకబడ్డ కులాల హక్కులకోసం నిరంతరం కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఏ రమేష్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్,మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ అసెంబ్లీ ప్రెసిడెంట్ కొడిపాక గణేష్,ముప్పడి శ్రావణ్ కుమార్, అర్షం అక్షయ్ కుమ్మరి సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడాల సుధాకర్




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వేసవి ఎండతీవ్రత దృష్ట్యా బాటసారులకు దాహార్తి తీర్చడమే కాకుండా ఎండవేడిమిని నియంత్రించే మజ్జిగ ను ఆంధ్ర విద్యాభి వర్ధినివిద్యాసంస్థ ముందు వాకర్స్ అసోసియేషన్ ప్రారంభించింది. నెలరోజుల పాటు మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని బుధవారం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడాల సుధాకర్ సుధాప్లాస్టిక్స్ అధినేత ప్రారంభించారు. మజ్జిగ పంపిణీకి అవసరమయిన పదార్థాలను ప్రముఖ వ్యాపారవేత్త కొమురవెల్లి రవి సుజాత దంపతులు విరాళంగా అందజేశారు. ఉదయం 11 గంటల నుండి సుమారు మూడు గంటలపాటు బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు ఉప్పుల అనీల్ కుమార్, పరేశ్ , %ూఎఎ% రిటైర్డ్ లెక్చరర్ వాసుదేవ్, ఉపాధ్యాయినిల తో పాటు సీనియర్ పాత్రికేయులు పిన్నా శివ కుమార్ పాల్గొని మజ్జిగ వితరణ చేశారు.

# భద్రాచల పట్టణంలో రేపటినుండి యధావిధిగా మంచినీటి సరఫరా జరుగుతున్నది

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచల పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా రేపు ఉదయం నుంచి మంచినీటి సరఫరా యాదవిధిగా సరఫరా చేయబడుతున్నది కావున దయచేసి గమనించాగలరు

ఇట్లు
మిషన్ భగీరథ డిపార్టుమెంటు
భద్రాచలం

# వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధనమహెూత్సవం



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 7

మునగాల: మండల కేంద్రం లోని శ్రీ కాశి విశ్వేర సహిత శ్రీ గోవిందా మాంబ సమేత శ్రీ మద్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో స్వస్థ శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి బుధవారం శ్రీ మద్య విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 332 వ ఆరాధన మహెూ త్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు,ఈసందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ, శ్రీ చంద్ర మానేనా శ్రీ విశ్వ వాసు నామ వైశాఖ దశమి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి వారు జీవ సమాధి లోకి వెళ్లిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పూజా కార్యక్రమం వైభవంగా జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, ముత్యాల కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, ఓంకార్, జనార్ధన్, బంగారపు శ్రీనివాస్, ముత్యాల సునీత, సంధ్య, గోవిందమ్మ, సుజాత,మంగమ్మ, దేవాలయకమిటీవారు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు.

# అల్లూరి 101వ వర్ధంతి కార్యక్రమం - బీజేపీ ఘన నివాళి

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం బీజేపి మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీ కుంజా ధర్మాలి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు త్యాగాలు మనందరికీ మార్గదర్శకం. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి"అని పిలుపునిచ్చారు."అల్లూరి మన్యం ప్రాంత ప్రజలను చైతన్యపరచి, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. తెల్లదొరల ముందు బాణాలు, అరిసెలు పనిచేయవని తెలుసుకొని, ఆయుధాల కోసం 1922 ఆగష్టు 22 నుండి 25 వరకు కృష్ణదేవిపట్నం, అడ్డతీగల, చింతపల్లి, రంపచోడవరం పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి తుపాకులు సంపాదించారు. తుపాకులతో ఆయుధ సాధన చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. చివరికి బ్రిటిష్ వారు ఆయన్ని అమానుషంగా కాల్చి చంపినా, ఆయన త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి ప్రముఖులు కూడా ఆయన వీరత్వాన్ని అభినందించారు," అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బీజేపి మండల



అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్ట రాంమోహన్ రావు,చెల్లిబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్ (చెందు),%శశశ% చక్రవర్తి,అల్లాడి సుబ్బారావు, సురేష్, సోషల్ మీడియా సత్యనారాయణ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# పాక్ ఉగ్రవాద కేంద్రాలను సమాధి చేయాలి: ఎంపీ రవి చంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉగ్రవాదులను తుద ముట్టించాలి అమాయకులైన పర్యాటకులను అమానుషంగా పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల శిబిరాలపై మన రక్షణ దళాలు చేపట్టిన చర్యలకు సెల్యూట్ ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపట్టిన ముష్కరుల నిర్మూలన చర్యలు దిగ్విజయంగా ముగియాలి.రాజకీయాలకు అతీతంగా యావత్ దేశమంతా రక్షణ దళాలకు సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందనీ అన్నారు.

# తప్పుడు పరిశోధనలతో నిధుల దుర్వినియోగం

## సెంటెగ్రో స్వచ్ఛంద సంస్థ ఆరోపణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ నగరంలోని ఐసీఎంఆర్-ఎన్ఐఎన్లో పురుగు మందుల అవశేషాల విశ్లేషణ విషయంలో భారీ శాస్త్రీయ మోసం, నిధుల దుర్వినియోగం జరిగాయని ముంబైకి చెందిన సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ అగ్రికల్చర్ (సెంటెగ్రో) అనే స్వచ్ఛంద సంస్థ ఆరోపించింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్)కు ఏడాదికి దాదాపు రూ.4వేల కోట్ల బడ్జెట్ ఉంటుంది. ఈ ఐసీఎంఆర్ పరిధిలో పనిచేసే హైదరాబాద్‌లోని జాతీయ పోషకాహార సంస్థ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ - ఎన్ఐఎన్). సమాచార హక్కు చట్టం కింద సేకరించిన సమాచారం ప్రకారం, ఎన్ఐఎన్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఎన్. సిన్హా (ఫోన్ నెం. 040-27197405), జూనియర్ శాస్త్రవేత్త దిలేశ్వర్ కుమార్‌ల ఆధ్వర్యంలో జరిగిన బూటకపు పరిశోధన వివరాలు తెలిశాయి. దిలేశ్వర్ కుమార్ ఉ స్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేస్తున్నారు.
ఆర్గానోఫాస్ఫేట్ క్రిమిసంహారక మందుల ప్రభావానికి గురైన మొక్కల న్యూరోబిహేవియరల్, బయోజెనిక్ అమైన్ల వ్యక్తీక రణలపై పరిశోధన చేయడానికి డాక్టర్ ఎస్ఎన్ సిన్హాకు ఐసీఎంఆర్ రూ .41.47 లక్షలు కేటాయించింది. ఈ మొత్తాన్ని ఉపయోగించి డాక్టర్ ఎస్.ఎన్.సిన్హా, దిలేశ్వర్ కుమార్ 6 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అయితే ఆ పత్రాలు నకిలీ, తప్పుడు సమాచారంతో నిండి ఉన్నాయని సెంటెగ్రో కనుగొంది. ఈ నివేదికలు ప్రాథమిక పరిశీలనకు కూడా నిలబడవని, విశ్వవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన శాస్త్రీయ నియమాలు, సూత్రాలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని సెంటెగ్రో బలమైన సాక్ష్యాలను అందించింది. ఆశ్చర్యకరంగా ఐసీఎంఆర్ (ఢిల్లీ), ఎన్ఐఎన్ (హైదరాబాద్), ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) ఈ మోసానికి సంబంధించి పక్కా ఆధారాలను పరిశీలించిన తర్వాత కూడా మౌనం దాల్చాయి. ఎన్ఐఎన్ మాత్రం తాను ప్రచురించిన ఆరు పరిశోధక పత్రాల్లో ఒకదాన్ని ఉపసంహరించుకుంది.
దిలేశ్వర్ కుమార్‌కు సీఎస్ఐఆర్ ఫెలోషిప్ కూడా లభించి నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అంటే.. ఈ మోసపూరిత పరిశోధనకు రెండు వేర్వేరు ప్రభుత్వ సంస్థలైన ఐసీఎంఆర్, సీఎస్ఐఆర్‌ల మద్దతు ఆయనకు లభించింది.
దీనిపై వెంటనే తగిన దర్యాప్తు జరిపించి, ప్రజలకు సైన్స్‌పై ఉన్న నమ్మకాన్ని తప్పుడు నివేదికలతో చెడగొట్టినవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాను సెంటెగ్రో కోరింది.
అలాగే తెలంగాణ గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ కులపతి అయిన జిష్ణుదేవ్ వర్మ కూడా ఈ విషయంలో జోక్యం చేసుకుని, దిలేశ్వర్ కుమార్‌కు ఓయూ నుంచి పీహెచ్‌డీ మంజూరు కాకుండా ఆపాలని సెంటెగ్రో విజ్ఞప్తి చేసింది. ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలు. ప్రజలు చెల్లిస్తున్న పన్నుల నుంచే వాటికి నిధులు సమకూరుతాయి. పరిశోధనకు కేటాయించిన రూ.41.47 లక్షల నిధులను దుర్వినియోగం చేస్తూ పైన పేర్కొన్న శాస్త్రవేత్తలు రూపొందించిన నకిలీ, ఫోర్జరీ డేటా గురించి రెండు సంస్థలకూ తెలిసింది. శాస్త్రీయ మోసాన్ని క్రిమినల్, ఆర్థిక నేరంగా పరిగణించాలని, భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 2023 లోని సెక్షన్ 111 (1) (3) ప్రకారం నేర స్థులను శిక్షించాలని అధికారులను సెంటెగ్రో కోరింది. 2016లో చండీగఢ్‌కు చెందిన ఇద్దరు సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త లను శాస్త్రీయ దుష్ప్రవర్తన కారణంగా విధుల నుంచి తొల గించారు. ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌లో జరిగిన మోసానికి పాల్ప డిన శాస్త్రవేత్తలపైనా ఇదే తరహాలో చర్యలు తీసుకోవాలని సెంటెగ్రో కోరుతోంది.

# అంగరంగ వైభవంగా వాసవి కన్యక పరమేశ్వరి జయంతి శోభాయాత్ర



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ నగరంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్టేషన్ రోడ్ పోచమ్మ గుడి నుంచి ప్రారంభమై చౌరస్తా జెపియన్ రోడ్ బట్టల బజార్ మీదుగా రామలింగేశ్వరం ఆలయం లోని కన్యకా పరమేశ్వరి దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం గత 13 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు నగర పోలీస్ శాఖ వారికి వ్యాపార ప్రముఖులకు వివిధ రాజకీయ పార్టీలకు నిర్వాహక కన్వీనర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. శోభాయాత్రలో ఆర్యవైశ్యులు వేల సంఖ్యలో పాల్గొని వాసవి మాత నామస్మరణతో శోభ యాత్ర నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజ్, బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రవెల్లి ప్రదీప్ రావు శోభయాత్రలో పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కన్వీనర్లు పొట్టి శ్రీనివాసు, దుబ్బ శ్రీనివాస్, దాచేపల్లి సీతారాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# పట్టణ సమస్యలు పరిష్కరించాలి..

## సుభాష్ నగర్ శివారు కరకట్ట పూర్తి చేయాలి..

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి...

## మంత్రి పొంగిలేటికి సిపిఎం వినతి...

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పట్టణంలో అపరిష్కృతముగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, సుభాష్ నగర్ కాలనీ శివారు పొడిగింపు కరకట్టను వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ గోదావరి వరద ముంపు నుండి రక్షణ కోసం సుభాష్ కాలనీ శివారు ప్రాంతంలో పొడిగిస్తున్న కరకట్టను మే నెల చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు.. గత నెల రోజులుగా సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటింటి సర్వే నిర్వహించిందని సొంత ఇల్లు లేని ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని అర్హులైన పేదలందరికీ రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గందరగోళంగా జరుగుతోందని అనేకమంది అనర్హులకు ఇండ్లు మంజూరు కావడంతో నిజమైన అర్హులైన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పట్టణంలోని శివారు కాలనీలలో విద్యుత్తు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి నెలకొని ఉందని తక్షణమే కొత్తగా స్తంభాలు వేయాలని అన్నారు.. అవసరమైన ప్రాంతంలో డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మించాలని అన్నారు. వినతి



పత్రం అందించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు సత్తిబాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం బ్రహ్మోత్సవాలు భాగంగా ఎనిమిదవ రోజు

## అశ్వ వాహనంపై అమ్మవారి ఊరేగింపు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య కుటుంబ సభ్యులు.





వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉ దయం గం.04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థా నార్చన జరిపిన తర్వాత అమ్మవారికి డోలోత్సవం నిర్వహిం చారు. ఉదయం భద్రపీఠ సేవ, సాయంకాలం అశ్వవాహన సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఉభయదాతలుగా ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల (పురగిరి క్షత్రియ) సంఘం వారు వ్యవహరించారు. పెరిక కుల సంఘం వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి, ఎం.ఎల్.సి శ్రీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, అతిథులుగా శ్రీ నాయిని అమరేందర్ రెడ్డి, శ్రీ నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేకమంది పెరిక కుల ప్రముఖులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పూజా ద్రవ్యములు శిరస్సు మీద ధరించి మేళతాళాలతో వేదస్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి నారీమణులచే అమ్మవారికి కుంకు మార్చన జరుపబడిన తర్వాత హెరీమం పూర్తిచేసి డోలోత్సవం వైభవంగా జరిపారు. ఆ తర్వాత అమ్మవారికి భద్రపీఠసేవ ఆలయానికి విచ్చేసిన భక్తకోటి అమితమైన ఉత్సాహంగా నిర్వహించారు. సాయంకాలం అశ్వవాహన సేవ కూడా వైభవంగా నిర్వహించబడినది.
ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలైన కమ్మసేవా సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేయడమే గాక దాదాపు 2000 మందికి మహాన్నదానం కూడా నిర్వహించారు. ప్రత్యేకంగా వంటవారిని పిలిపించి భోజనములు తయారు చేయించి ఆలయానికి విచ్చేసిన భక్తులకు జరిపిన అన్నదానం పెళ్ళిభోజనంలా ఉందని భక్తులు ప్రశంసించారు. ఈ రోజు కార్యక్రమంలో పాల్గొన్న పెరికకుల సంఘం ప్రముఖులలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరన్న, మాజీ ఎం.ఎల్.ఏ శ్రీ బండి పుల్లయ్య, భద్రకాళీ బ్రహ్మోత్సవ కమిటీ పెరిక కుల సంఘం కన్వీనర్ ప్రొఫెసర్ వడ్డె రవీందర్, గౌరవ అధ్యక్షులు దిడ్డి నరేందర్, రాష్ట్ర నాయకులు చింతం లక్ష్మీనారాయణ, డా|| సంగని మల్లేశ్వర్, ఆక రాధాకృష్ణ, తిప్పని సిద్ధులు, శ్రీ అంకటి ఉమామహేశ్వర్ రావు, శ్రీ ముత్తయ్య, డాఎఎ రాజేష్, శ్రీ అల్లం రాజేష్, శ్రీ దేర శంకర్, రాజేష్, శ్రీనివాస్, శ్రీ అప్పని సతీష్, డా|| లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూ.సి.ఎస్.సి వారు నిర్వహించిన సివల్స్ పరీక్షలో ఆల్వర్ ఇండియాలో 11 వ ర్యాంక్ సాధించిన ఇట్టబోయిన సాయిశివాని ఈ సందర్భంగా ఆమెను, ఇంటర్ స్టేట్ ఫస్ట్ రాంక్ సాధించిన శ్రీ ముద్దసాని సాయితేజ తదితరులను సన్మానించారు.
ఈ రోజు ఉదయం అమ్మవారికి ఎం.ఎల్.సి శ్రీ బస్వరాజు సారయ్య కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న తదుపరి దేవాలయ ప్రాంగణంలోని స్నపన మండపంలో గల అమ్మవారి ఉత్సవమూర్తికి బంగారంతో చేయించి వడ్డానం బహుకరణ చేశారు. తర్వాత శ్రీ సారయ్య దంపతులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి ఈ.ఓ అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం దేవాలయానికి బి.ఎస్. జగ్జీవన్ కుమార్, తెలంగాణా ఉపలోకాయుక్తా ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు దేవాలయ ఈ. ఓ శేషుభారతి, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజానతరం స్నపన మండపంలో ఉపలోకాయుక్తా జగ్జీవన్ కుమార్ దంపతులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.